రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాంపల్లి: రాజీవ్ యువ వికాసాన్ని సద్విని యోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్య దర్శి మహ్మద్ ఫిరోజ్ ఖాన్ అన్నారు. శుక్ర వారం నియోజకవర్గంలోని పలు మురికివా డల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల కోసం రాజీవ్ యువ వికాసం ఎంత గానో తోడ్పాటును అందిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకోని వారు ఈ నెల 14వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేష్, కె.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకే ప్రాధాన్యం



గోల్కొండ: మజ్లిస్ పార్టీ అభివృద్ధి పనులకే ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే కౌసర్ మోహి యుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన గుడిమ ల్కాపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడు తూ.. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని బస్తీలు, కాలనీలు ఎక్కువ భాగం కార్వాన్ నియోజక వర్గంలోకే వస్తాయని, అయితే తాను ఎటువం టి వివక్ష లేకుండా ఇక్కడ కోట్లాది రూపా యలతో అభివృద్ధి పనులు చేయించానన్నారు. కొత్త విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్ల ఏర్పా టుకు కూడా ప్రతిపాదనలు పంపానన్నారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి కోతలు లేకుండా చూడాలని తాను జలమండలి అధికా రులను ఆదేశించడం జరిగిందన్నారు.

సిటీ కాలేజీలో ఒక్కరోజు సదస్సు

చార్మినార్: ప్రభుత్వ సిటీ కాలేజీలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా 'యూపీఎస్సీ పరీక్షలలో గెలుపు నకు అనుసరించాల్సిన సూత్రాలు' అనే అంశం పై శుక్రవారం ఒక్కరోజు సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం సివిల్ సర్వీసులపై ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సదస్సులో యూపీఎస్సీ పరీక్షల్లో విజయం సాధించడం ప్రణాళిక, పట్టుదలతో పాటు తార్కిక ఆలోచనా విధానం, భావోద్వేగ సమ తుల్యతతో సాధ్యమని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ కృష్ణప్రదీప్, చీఫ్ మెంటార్ భవానీ శంకర్ విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డాక్టర్ జేవీఎస్ మల్లికార్జున, కో ఆర్డినేటర్‌గా డాక్టర్ భాస్కర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రవీంద్ర తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంపై విద్యార్థుల ర్యాలీ



గోల్కొండ: మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లతో ఆరోగ్యం దెబ్బతింటుందని గుడి మల్కాపూర్ రామ్‌సింగ్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. ఫాస్ట్‌ఫుడ్ తదితర వాటిని నిరసిస్తూ శుక్రవారం ఆయన విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అల వాట్లు మనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయ న్నారు. పోషన్ పక్వాడాలో భాగంగా జరిగిన వాకాథాన్‌లో 'మంచి ఆహారపు అలవాట్లు..దేశ పురోగతికి మెట్లు', 'చాక్లెట్ బిస్కెట్లు వద్దం డి..నువ్వుల బెల్లం మనకు మేలండి' అనే నినా దాలు రాసి ఉన్న ప్లకార్డులు స్థానికులను ఆక ట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ పోషణ పథకం ప్రాజెక్టు మేనేజర్ భవానీ, మెం టార్లు ప్రగతి, జాహ్నవి, పాఠశాల పీటీ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

సిటీ కోర్టులు: ఇటీవల జరిగిన నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన రవి కిషోర్ శుక్రవారం అసోసియే షన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులైన ఉప అధ్యక్షులు చంద్రమోహన్, దొంతుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వెంకట రమణ గౌడ్, లైబ్రరియన్‌గా స్రవంతి, సంయుక్త కార్య దర్శిగా హృదయానాథ్ ఆసూర్య, కోశాధికా రిగా రవీందర్ నాయక్‌తో పాటు 8 మంది ఎగ్జి క్యూటివ్ కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యా లయంలో పాత అసోసియేషన్ సభ్యుల నుంచి వారు బాధ్యతలను స్వీకరించారు. పాత కార్య వర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన వారికి అభి నందనలు తెలియజేస్తూ శాలువాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చం ద్రమోహన్, మాజీ అధ్యక్షులు రాజ్ వర్ధన్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి సీవీ శ్రీనాథ్ నూతనం గా ఎన్నికై న కార్యవర్గ సభ్యులు ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో.. బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జి అమర్‌సింగ్ తదితరులు



నివాళులర్పిస్తున్న సింగరేణి సంస్థ చైర్మన్ బలరామ్



స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. రాజకీయ నాయకులు, అధికారులు, అనధికారులు పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



శారదానగర్‌లో.. బీజేపీ నాయకులు యోగ్‌రాజ్‌సింగ్



లలితాబాగ్‌లో నివాళులర్పిస్తున్న పండరీనాథ్



గాంధీభవన్‌లో.. నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మనిలాల్‌షా



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు దేవర వంశీ తదితరులు



చాంద్రాయణగుట్టలో.. ఆకుల శ్రీనివాస్ తదితరులు



సుల్తాన్‌షాహీలో.. నవ తరంగిణి కల్చర్ అండ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



శంకర్‌నగర్‌లో.. నివాళులర్పిస్తున్న శీలం బాల్‌చందర్, లక్ష్మీనారాయణ తదితరులు

టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్, మారం జగదీశ్వర్, ముజీబ్ హుస్సేనీ



రక్తదానం చేస్తున్న దృశ్యం

అబిడ్స్: అంబేడ్కర్, జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేనీ, హైద రాబాద్ టీఎన్జీఓస్ నాయకుల సంయుక్త ఆధ్వర్యం లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శుక్ర వారం గృహకల్ప కాంప్లెక్స్‌లోని టీఎన్జీఓస్ యూని యన్ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. నగరంలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లా డుతూ..పలు శాఖల ఉద్యోగులందరూ ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూని యన్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.సత్యనారా యణ గౌడ్, నాయకులు కస్తూరి వెంకటేశ్వర్, కొం డల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కేఆర్.రాజ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్, ఎంబీ కృష్ణయాదవ్, సీమా ముజీబ్, అంజలిదేవి, రామకృష్ణారెడ్డి, కిరణ్‌రెడ్డి, సత్యనారా యణరెడ్డి, గీతాసింగ్ పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానం



గన్‌ఫౌండ్రీ: మైదానంలో క్రీడలు జరుగుతున్న సమ యంలో క్రీడాకారుల ఫొటోలను అద్భుతంగా తీసేందుకు ఫొటోగ్రాఫర్ల ప్రయత్నం ఎంతో అభి నందనీయమని హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ అధ్యక్షుడు ఆర్.చైతానియా అన్నారు. శుక్రవారం నగరంలో జరిగిన హెచ్‌పీఆర్‌సీ వరల్డ్ అరీనా పోలో చాంపియన్‌షిప్–2025లో మొహ్మద్ వహీద్ ఉద్దీ న్‌కు ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రియాజ్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ సాయి విజేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు జ్యోతిరావు పూలే స్మారక అవార్డు

అబిడ్స్: నిజాం కళాశాల ఫిజిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, బీసీ కో ఆర్డినేటర్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లుకు జ్యోతిరావు పూలే స్మారక అవార్డు–2025ను ఆర్.కృష్ణయ్య అంద జేశారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా వెంకటేశ్వర్లుకు ఈ అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యారంగ వ్యాప్తికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు



అవార్డు అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య, రాజ్‌నారాయణ ముదిరాజ్

డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్, నవీన్‌కుమార్, రామకృష్ణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కుస్తీ పోటీలు తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక



కుస్తీ పోటీలను ప్రారంభిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

గన్‌ఫౌండ్రీ: కుస్తీ పోటీలు తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింభమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి ఎల్బీ స్టేడియంలో 3వ తెలంగాణ కేసరి కుస్తీ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధునిక క్రీడలు ఎన్ని పుట్టుకువ చ్చినా కుస్తీ పోటీకు ఆదరణ తగ్గలేదన్నారు. 5 వేల ఏళ్ల క్రితం నుంచే కుస్తీ పోటీలు ఉన్నాయని చరిత్ర చెబుతున్నట్లు గుర్తుచేశారు. వివిధ కేటగిరిలలో వివిధ రాష్ట్రాల నుంచి 450 మందికి పైగా కుస్తీ పోటీదారులు హాజరయ్యారని మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలి



మాట్లాడుతున్న దినేష్‌నాయక్

సుల్తాన్‌బజార్: రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో గిరి జన, లంబాడ సామజిక వర్గం నుంచి ఒకరికి అవ కావం ఇవ్వాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్య క్షుడు రామావత్ దినేష్‌నాయక్, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ..రాష్ట్రం లోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించడంతో పాటు 500 మంది గిరిజన జనాభా ఉన్న తండాల గ్రామ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధి కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గిరిజన తండాలు, ఆదివాసీ గుడాలకు ప్రత్యేకంగా శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నేతలు జె.వెంక టేష్ నాయక్, హరిలాల్ నాయక్, ముని నాయక్, రాము నాయక్, స్వామి నాయక్, హన్మంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలను ఆపాలి

గోల్కొండ: శ్రీనిధి యూనివర్సిటీ వారు స్కాలర్‌షి ప్‌ల కోసం టెస్టులు నిర్వహిస్తున్నారని ఇది సుప్రీం కోర్టు ఉత్తర్వులకు విరుద్ధం అని వీటిని వెంటనే ఆపాలని కోరుతూ ఏఐవైఎఫ్ నాయకులు శుక్ర వారం మాసాబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్‌వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ సాంకేతిక కోర్సులలో 20 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌ల పేరుతో శ్రీనిధి యూని వర్సిటీ యాజమాన్యం పెద్దగా ప్రకటనలు ఇచ్చిం దని ఒక్కో అభ్యర్థి నుంచి పరీక్ష ఫీజు రూపంగా వెయ్యి రూపాయలు వసూలు చేస్తుందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. శ్రీనిధి యూనివర్సిటీ ఈ



ఉన్నత విద్యామండలి కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

నెల 13న నిర్వహించనున్న పరీక్షను వెంటనే ఆపాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కె.ధర్మేంద్ర, నెర్లకంటి శ్రీకాంత్, సత్యప్రసాద్ తదిత రులున్నారు.

గోషామహల్‌లో 'చలో బస్తీ అభియాన్'



అబిడ్స్: గోషామహల్‌లో బీజేపీ నాయకులు చలో బస్తీ అభియాన్ నిర్వహించారు. పార్టీ జెండా ఆవి ష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు ఆలపురుషోత్త మ్‌రావు, కార్పొరేటర్ లాల్‌సింగ్, డివిజన్ అధ్య క్షుడు సోమరాజ్‌సింగ్ మాట్లాడుతూ..మోదీ పథకా లను ఇంటింటా అందించేందుకు కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో విపిన్ రామవత్, రాము, ప్రవీణ్, రమేష్ యాదవ్, కమల్ సింగ్, ఉదయ్ సింగ్, రోజు జోహారి తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

నాంపల్లి: బాలిక అదృశ్యమైన ఘటన హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..ఆగాపుర దర్గా యూసుఫియన్ సమీపంలో నివాసం ఉండే దివంగత మహ్మద్ గులాం, షామీన్ బానోల కుమార్తె నేహా బేగం(17) విద్యార్థిని. మార్చి 27న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. బాలిక ఆచూకీ కోసం అన్ని చోట్ల వెతికారు. ఎక్కడా కనిపించ కపోతే తల్లి షమీన్ బానో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

మహనీయుల స్ఫూర్తితో ముందడుగు వేయాలి

చార్మినార్: భారతదేశ సర్వతోముఖ అభివృద్ధికి తమ జీవితాన్ని ధారపోసిన మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు ముందడుగు వేయాలని కేం ద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత, ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ పసునూరి రవీందర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'మహనీ యుల స్మరణలో' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవీందర్ మాట్లాడుతూ.. పూలే, అం బేడ్కర్, జగ్జీవన్‌రామ్‌లు జీవితంలో అనేక కష్ట నష్టాలు భరించి జాతిలో విజ్ఞాన దీపాన్ని వెలిగిం చారని చెప్పారు. అణగారిన మహిళల విద్యతోనే సామాజిక ప్రగతి వేగవంతమవుతుందని గ్రహించి అందుకోసం ఎన్నో పాఠశాలలు స్థాపించిన జ్యోతి రావు పూలే, సావిత్రీ బాయి పూలే సామాజిక వైతా



మాట్లాడుతున్న డాక్టర్ పసునూరి రవీందర్

ళికులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శాంతి, డా.శంకర్, డా.కృష్ణవేణి, డా.కె భాస్కర్, డా.శ్రీనివాస్, డా.తిరుపతి, డా. కోటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో ముస్లింల నిరసన

చార్మినార్: వక్ఫ్ అమెండ్మెంట్ యాక్ట్ 2025ను వ్యతిరేకిస్తూ శుక్రవారం పాతబస్తీలోని పలు ప్రాం తాల్లో ముస్లింలు నిరసన తెలిపారు. వక్ఫ్ అమెం డ్మెంట్ యాక్ట్‌ను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మక్కా మసీదులో శుక్రవారం సామూహిక ప్రార్థనలు ముగించిన అనంతరం ముస్లింలు ఒక్కసారిగా బయటికి వచ్చి నారే తక్బీర్ అల్లాహు అక్బర్..అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చేతుల్లో ప్ల కార్డులు పట్టుకొని వక్ఫ్ అమెం డ్మెంట్ యాక్ట్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మక్కా మసీదు నుంచి కొద్ది దూరం వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే దారుషిఫాలోని మసీదు వద్ద కూడా ముస్లింలు నిరసన తెలిపారు. సామూ హిక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు తమ



చార్మినార్ వద్ద నిరసన తెలియజేస్తున్న ముస్లింలు

చేతులకు నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమాల సందర్భంగా ఎక్కడ ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

ర్యాలీలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్

గోల్కొండ: ర్యాలీలు, సభలు శాంతియుతంగా నిర్వ హించుకోవాలని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. శుక్రవారం గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ర్యాలీలు నిర్వహించే వారు ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ర్యాలీకి తాము అవసరమైన పోలీసులను ఇవ్వడమే కాకుండా చౌరస్తాలు, కూడళ్ల వద్ద పోలీసులను నియమిస్తామన్నారు. ప్రశాంతం గా ర్యాలీలు నిర్వహించుకోవడానికి పీస్ కమిటీ సభ్యులు కూడా తమ సహకారం అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇన్‌స్పెక్టర్ బి.సైదులు, పీస్ కమిటీ సభ్యులు ఆబేద్, అక్బర్, మిర్జా ఎక్బాల్ అహ్మద్, షానవాజ్‌ఖాన్, నర్సిం హులు, దయానంద్ తదితరులున్నారు.

దృష్టి మరల్చి సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న పాత నేరస్తుడి అరెస్టు

లంగర్‌హౌస్: ప్రయాణికుల దృష్టి మరల్చి సెల్ ఫోన్లు చోరీ చేస్తున్న పాత నేరస్తుడిని లంగర్‌హౌస్ పోలీసులు అరెస్టు చేశారు. ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్‌తో కలిసి వివరాలు వెల్లడిం చారు. లంగర్‌హౌస్‌లో నివాసముండే జలీల్ హుస్సేన్ తన కుమారుడిని ఈ నెల 7న బాపూఘాట్ బస్టాప్‌లో బస్సు ఎక్కించి వెళ్లిపో యాడు. కొద్ది దూరం వెళ్లిన కుమారుడు తన ఫోన్ చోరీ అయినట్లు గమనించాడు. ఇంటికి వచ్చాక తం డ్రితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు మఫ్టీలో బాపూఘాట్ బస్టాప్ వద్ద గస్తీ నిర్వహించారు. ఆ సమయంలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు సిద్దిపేట జిల్లా మీరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెం దిన ఎరుకల కావడి అశోక్(39)ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో అతనికి సహకరి స్తున్న మరో నిందితుడు గణేష్ పారిపోయాడు. అశోక్‌ను అదుపులోకి తీసుకొని 105 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అశోక్‌పై నెల్లూరు, హన్మకొండ, దేవరకొండ, రామాయంపేట్, తిరుప తి, ఆమన్‌గల్, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు పోలీస్‌స్టే షన్లలో కేసులు నమోదు అవ్వగా పలుమార్లు జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. ఈ సమావేశంలో ఎస్సైలు రాజు, దీపిక ఉన్నారు.

దారి దోపిడీలకు పాల్పడుతున్న వ్యక్తి రిమాండ్

చాంద్రాయణగుట్ట: దారి దోపిడీలకు పాల్పడు తున్న ఓ కరుడుగట్టిన నేరస్తుడిని చాంద్రాయణ గుట్ట పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. అతనికి అనుచరుడిగా ఉన్న ఓ మైనర్ బాలుడిని జువైనల్ హోంకు తరలించారు. నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం..షాహీన్‌నగర్ బిస్మిల్లా కాలనీకి చెందిన షేక్ అహ్మద్ బిన్ హుస్సేన్ బిన్ జలాల్ బిన్ అల్ జాబ్రీ (24) నాలు గేళ్ల నుంచి ఓ మైనర్ బాలుడితో కలిసి దారి దోపిడీలు చేయడం ప్రారంభించాడు. ఈ క్రమం లో గత నెల 31న కేశవగిరిలో రోడ్డుపై నిలబడ్డ వ్యక్తిని చంపుతామని బెదిరించి, అతని వద్ద సెల్ ఫోన్, రూ.7 వేల నగదును లాక్కొని పరార య్యారు. చాంద్రాయణగుట్టలో బాధితుడు ఫిర్యాదు చేశాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు నేతృత్వంలో నిందితుడిని రుమాన్ హోటల్ వద్ద పట్టుకున్నారు. ఇతనిపై చాంద్రా యణగుట్ట పోలీస్‌స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ ఓపెన్ ఉంది. 2021 నుంచి ఇప్పటి వరకు 12 చోరీలకు పాల్పడ్డాడు. ఇతనిపై ఏడు ఎన్‌బీడబ్ల్యూ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అమరవాది ఫౌండేషన్ ఆధ్వర్యం లో బాలసాహితీవేత్త జొన్నలగడ్డ శ్యామల రచించిన సంతోషాల గాలిపటం బాలల ఖాతా సంపుటి పుస్త కావిష్కరణ సభ శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సి.మృణా ళిని మాట్లాడుతూ..70కి పైగా కథలు, 40 వరకు బాలల కథలు రాసి పిల్లల మనసత్వాన్ని రచయిత్రి తెలుసుకోవడం అభినందనీయమన్నారు. పుస్తకం లో కథలు ఉపన్యాసాలలో కాకుండా పిల్లల వ్యక్తిత్వ నిర్మాణానికి ఉపయోగపడేలా ఉన్నాయని కొనియా డారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృ తిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సాహిత్య అకా



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ మృణాళిని తదితరులు

డమి కార్యదర్శి ఎన్.బాలాచారి, కేంద్ర బాలసా హిత్య అకాడమి అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటర మణ, ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అమరవాది నీరజ తదితరులు పాల్గొన్నారు.